# మోదీ పాలనలో ప్రజల హక్కులు హననం




వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 21 మే, 2025 | పేజీలు : 08

భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారంలో..

# మరింత వేగం పెంచాలి

### జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలోని ఆర్డీవో కార్యాలయంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి కలెక్టర్ భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక ఉప కలెక్టర్లు, నియోజకవర్గ మండలాల తహశిల్దార్‌లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ భూ సమస్యల దరఖాస్తులన్నింటినీ క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి, ఆయా భూ సమస్యల పరిష్కారంలో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సులో, ప్రత్యేకంగా తహశిల్దార్ కార్యాలయానికి కలిపి 1900 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఉప కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, తహశిల్దార్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

### విత్తనాలు, ఎరువులు అధిక ధరకు అమ్మితే చర్యలు

విత్తనాలు, ఎరువులు గరిష్ట చిల్లర ధర (ఎంఆర్‌పీకే) విక్రయించాలని అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించారు. మంగళవారం స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం2, తిరుమల ఫర్టిలైజర్స్‌ను దుకాణాలను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి కలెక్టర్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు కొనుగోళ్ల బిల్లులను ఖచ్చితంగా అందించాలన్నారు. అన్ని రికార్డులను ఎప్పటికపుడు సరైన విధంగా నిర్వహించాలన్నారు. స్టాక్ నిల్వలకు సంబంధించి ధరల పట్టిక వివరాలను బోర్డుపై తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీఏవో రామారావు నాయక్, తహశిల్దార్ వెంకటేశ్వర్లు, ఏవో చంద్రన్ కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో అందర్నీ అలరించిన

# నవరత్నమాల హారతి

### జయశంకర్ కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లి ప్రతినిధి/కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాళేశ్వరం క్షేత్రంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల్లో భాగంగా సరస్వతీ పుష్కర ఘాట్ వద్ద ప్రతి రోజు రాత్రి 7.30 గంటల నుండి నిర్వహిస్తున్న సరస్వతి నవరత్నమాల హారతి ఘట్టాన్ని భక్తులు వీక్షించడానికి అనువుగా మంగళవారం నుం డి ప్రతీ రోజూ ప్రత్యక్ష ప్రసారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నేటి నుండి ఈ హారతి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంచేయనున్నారు.ప్రతీరోజు సాయం త్రం నిర్వహించే సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం సమర్పించేందుకు కాశీలో అత్యంత ప్రజాదరణ పొందిన గంగా హారతినిచ్చే పండితులను ప్రత్యేకంగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దాదాపు 45 నిమిషాల పా టు సాగే సరస్వతి నవరత్నమాల హారతిలో తొమ్మిది ప్రత్యేక హారతులు కాశీ పండితులు నిర్వహిస్తున్నారు.

### నవరత్నమాల హారతులతో ప్రసాదించే ఫలితాలు

ఓంకార హారతి..సర్వ దోష నివారిణి కాగా, నాగ హారతి, సర్వ దోషాలను నిర్మూలించి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది. పంచ హారతి, దీర్ఘాయుష్షును పెంపొందిస్తుంది. సూర్య హారతి.. రోగాలను నియంత్రించి ఆరోగ్య ప్రాప్తి కల్గిస్తుంది.చంద్రహారతి, పాడి పంటలు, మనఃశాంతినిస్తుంది. నంది హారతి, ధర్మ బుద్ధి, శక్తి, విద్యాబుద్ధిని కల్గిస్తుంది.సింహ హారతి, నాయకత్వ ధైర్యాన్ని ప్రసాదిస్తుంది. కుంభ హారతి..సంపదతో కోటి సుఖాలకు అందిస్తుంది. నక్షత్ర హారతి, నిర్మలమైన మనస్సును, కీర్తికి తోడ్పడుతుంది.

# కన్నులపండువగా శ్రీనివాస కల్యాణం

### మాజీ మంత్రి హరీష్‌రావు, ఎంపి రఘునందన్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట వెంకటేశ్వరాలయంలోమంగళవారం భూనీళా సమేత శ్రీనివాస కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. వెంకటేశ్వరాలయం50ఏండ్లస్వర్ణోత్సవవేడుకలు అత్యం త వైభవంగా నిర్వహిస్తున్నారు. స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా ఆలయ ఈఓ విశ్వనాథశర్మ, చైర్మన్ రమేశ్ విష్ణు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.మంగళవారం ఉదయం శ్రీనివాస ధ్యాన మందిరంలో శ్రీ త్రిదండి చిన్నజీయర్‌స్వామి తీర్థాగోష్టి నిర్వహించారు. మాజీ మంత్రి హరీష్‌రావు, రఘునందన్‌రావు పాల్గొన్నారు.వైదిక నిర్వహణ యాదగిరి స్వామి, ఆలయ అర్చకులు వెంకటాచార్యులు, శేషాచార్యులు, వెంకటనర్సింహచార్యులు, కృష్ణమాచార్యులు, రఘునాథచార్యులు తదితరులు పాల్గొన్నారు.

### సిద్దిపేట అభివృద్ధి..హరీష్‌రావు పనితీరుకు నిదర్శనం

సిద్దిపేట అంటే ఆదర్శం.. సిద్దిపేట అంటే ఆభివృద్ధి అని ..ఏన్నో అవార్డులు, రివార్డులు అందుకున్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు పనితీరు, పట్టుదలకు నిదర్శమని త్రిదండి చిన్నజీయర్‌స్వామి అన్నారు. మంగళవారం సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు క్యాంపు కార్యాలయంలో హరీష్‌రావు,శ్రీనిత దంపతులుపాదపూజ నిర్వహించారు. వారికి ప్రత్యేక ఆశీస్సులు అందచేశారు. చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ హరీష్‌రావు ఈ ప్రాంత ప్రజాప్రతినిధిగా ఉండటం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. ఇంకా అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు, ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. అంతకుముందు ఎమ్మెల్యే హరీష్‌రావు సిద్దిపేట ప్రాంత అభివృద్ధిని చిన్న జీయర్ స్వామికి వివరించారు.

# పని కావాలి



### ఎపిఒను నిలదీసిన ఉపాధి కూలీలు

**ప్రజాపక్షం/చిట్యాల:** ఉపాధి హామీ కూలీలకు పని కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. చిట్యాల మండలంలోని 25 గ్రామాలలో ఉపాధి హామీ కూలీలు 7548 మంది ఉండగా 6వేల 59మంది పనిచేసేవారని సంబంధిత అధికారులుతెలిపారు. మండలంలోని పలు గ్రామాలలో ఉపాధిహామీ కూలీలు వందరోజుల పనిచేస్తామంటే గ్రామాలలోని ఫీల్డ్ అసిస్టెంట్లు గానీ, పంచాయతీ కార్యదర్శులు గాని అందరూ పనిచేయడానికి ఏక్కడ పనులు లేవని, సంబంధిత మండల అధికారులకు పని కోసం పంపించామని అప్రూవల్స్ రావడం లేదని వారు తేల్చి చెప్తున్నారన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రాథమికంగా భారత ప్రభుత్వం సెప్టెంబర్ 2005లో ఆమోదించింది. ఈ చట్టం గ్రామీణ కుటుంబాలలోని వయోజన సభ్యులు ఉపాధిని కోరుతూ, నైపుణ్యం లేని చేతి పని చేయడానికి సిద్ధంగా ఉంటే వారికి ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల వేతన ఉపాధికి చట్టబద్ధమైనహామీ ఇస్తుంది. ఈ చట్టం కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన ప్రాంతాలకు వర్తిస్తుంది. ఈ చట్టం లక్ష్యం గ్రామీణ ప్రాంతాల్లోని మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసే పనుల ద్వారా వేతన ఉపాధిని సృష్టించడం ద్వారా వారికి జీవనోపాధి భద్రతను పెంచడం జరుగుతుంది.ఇది పక్కనపెట్టి సంబంధిత ప్రభుత్వ అధికారులుమాత్రంనిమ్మకునీరెత్తినట్టుఉపాధి హామీ కూలీలకు పని కల్పించకుండా నిర్లక్ష్య వైఖరి తో అధికారులు పనిచేసుకొని బ్రతికే ఉపాధి కూలీల పొట్టలుకొడుతు పనిదినాలు కల్పించడం లేదని, కొందరు కష్టపడి పనిచేసినప్పటికీ ప్రభుత్వం 307 రూపాయలు ఇస్తున్నప్పటికీ అధికారులు మాత్రం కొలుతల పేరుతో కూలీలకు 180, 220 రూపాయలు కూలి మాత్రమే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని వారూ ఆవేదన వ్యక్తం చేశారు.

**పని కల్పించండి సార్ అంటే వంకర సమాధానంతో దాటేస్తున్న ఎపిఒ**

తమకుపని కావాలి సార్ అని ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామాల ప్రజలు అడుగగా అది యాది మరిచి మండలంలోని ఇతర గ్రామాలకు పోయి ఎక్కడైన పని చేసుకోవచ్చని, జిల్లాలోని పెద్దసార్లకు పని మంజూరు కోసం మూడు నెలల క్రితమే పంపించమని, ఇప్పటివరకు అప్రూవల్ రాలేదని, ఇప్పుడు జిల్లా కలెక్టర్ సరస్వతి పుష్కరాలలో కాళేశ్వరంలో ఉన్నారని, ఏం చేయలేమని వంకర టింకర సమాధానాలిస్తున్నారన్నారు.

**అధికారి పని తీరుపై ఆరోపణలు**

ఉపాధి హామీ పనిలో బాధ్యతగా వ్యవహరించాల్సిన అధికారి బాధ్యత రహితంగా వ్యవహరిస్తూ పది సంవత్సరాలు ఒకే ఆఫీసులో తిష్ట వేసి ఉపాధి పనిలో ఎన్నో కుంభకోణాలకు నిలయంగా నిలుస్తున్నారన్న ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.ఎన్‌ఆర్‌ఈజీఎస్‌పనులలో ఎన్నో కుంభకోణాలు జరిగాయని గ్రామాల ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి తెచ్చినా ఉపయోగం లేకుండా పోయిందన్నారు.చిట్యాల మండలంలో మాత్రం పని కల్పించండి సార్లు అంటు వాళ్ళ చుట్టు ప్రదక్షిణలు చేసినా పని కల్పించడం లేదని అంటున్నారు.

5లో

# టిబి నివారణకు అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/మరిపెడ :** జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్, టిబి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్‌కుమార్ ఆదేశాల మేరకు టిబి, చర్మ పరీక్షలపై డాక్టర్ రవి ఆద్వర్యంలో అవగాహన సదస్సు మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 64మందికి తెమడ పరీక్షల కోసం శాంపిల్స్ తీసుకున్నారు. గుప్త టీబి సంక్రమణను గుర్తించడానికి తదుపరి తరం పరీక్ష గుప్త టిబిని క్రియాశీలకంగా మారకముందే గుర్తించడం అనేది టిబి నిర్మూలన వ్యూహానికి మూలస్తంభం అన్నారు. టిబి ఎలిమినేషన్‌లో భాగంగా 100రోజులటిబి క్యాంపెనింగ్‌కార్యక్రమం మే 19నుంచి అన్ని ప్రాథమికారోగ్య కేంద్రాల్లో ఆయుష్మన్ ఆరోగ్య మందిరంలో, సబ్ సెంటర్స్‌లో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ రవి తెలిపారు. ఈ కార్యక్రమంలతో టిబి హెల్త్‌సూర్వైజర్ సుదర్శన్, ఆచార్యులు, ల్యాబ్ టెక్నిషియన్ అనిత, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండలాధ్యక్షుడి పదవికి అనిల్ కుమార్ నామినేషన్



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** ములుగు జిల్లా ఎంఎల్‌ఏ క్యాంప్ కార్యాలయంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా ఇన్‌చార్జి టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత సమక్షంలో గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం చల్వాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెబోయిన అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య కోసం శిక్షణ అవసరం

**ప్రజాపక్షం/గూడూరు :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులకు ఐదు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని గూడూరు ఎంఈఓ రవికుమార్ అన్నారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో పాఠశాల విద్యశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పారంభించారు.ఈసందర్బంగా ఎంఈఓ రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈశిక్షణ కార్యక్రమాన్ని రూపోందించడం జరిగిందని ఈశిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్తులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపయోగపడుతుందని పేర్కోన్నారు. మొత్తం ఆనైన్లో నమోదు చేయడం జరుగుతుందని ఉపాధ్యాయులు అందరూ శిశ్రీణలో నేర్పించే అంశాలను తరగతి గదులు అమలు చేయాలని కోరారు.

# పంచాయతీ కార్యదర్శుల శిక్షణ విజయవంతం

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** భారత ప్రభుత్వం పరిపాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదులు విభాగం సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహకారంతో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ తెలంగాణ ఏర్పాటు చేసిన సమాచార హక్కు గ్రామసభ కోసం సామర్థ్యం నిర్మాణంపై కేంద్రం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, తెలంగాణ భాగస్వామ్యంతో హనుమకొండ ప్రాంతీయ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల కోసం నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది. జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ఈ శిక్షణలో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, గ్రామసభ పాత్ర, ప్రజల భాగస్వామ్యం, సమాచార హక్కు చట్టం, పారదర్శకత, వివిధ శాఖల సమన్వయం, మహిళా, శిశు స్నేహపూర్వక గ్రామ పంచాయతీలు, మహిళా సాధికారత, బాలల హక్కుల వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మొదటి రోజు గ్రామ పంచాయతీ స్థాయిలో పారదర్శకత, సమాచార హక్కు చట్టం, గ్రామసభ ప్రాముఖ్యత, మహిళా గ్రామసభలు, పంచాయతీ కార్యదర్శి పాత్రపై నిపుణులు చర్చించారు. రెండవ రోజు పంచాయతీ కార్యదర్శి ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు సమాచార భాగస్వామిగా ఎలా ఉండగలరు. ఉత్తమ విధానాలు, బాలల హక్కులు, సవాళ్లు, వాటి పరిష్కారాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన 40 మంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలి



**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని, సుప్రీంకోర్టు జీవో ప్రకారము రూ. 26 వేల వేతనం చెల్లించాలి, ఔట్ సోర్సింగ్ కార్మికులకు పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, ప్రైవేటీకరణ రద్దు చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి సింగారపు బాబు డిమాండ్ చేశారు. వరంగల్ మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు, వివిధ రంగాల కార్మికులు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను ఏర్పాటు చేసి కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. కార్మికులు ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాల నుంచి 29 కార్మిక చట్టాలను విడదీసి నాలుగు లేబర్ కోడులుగా చేశారని విమర్శించారు. తక్షణమే ఆలేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు శనిగరం శ్యామ్, సిపిఎం పార్టీ కాశీబుగ్గ ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్, నాగేంద్ర చారి, రాజు, ఆంజనేయులు, ప్రసాద్, మాధవ్, రవి, రమ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల చర్యలను పసిగట్టడంలో కేంద్రం విఫలం




**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** దేశంలో ఉగ్రవాదుల పన్నాగాలను పసిగట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని, ఈ క్రమంలోనే పహెల్గామ్‌లో పర్యటకులపై ఉగ్రవాదుల పైశాచిక దాడి జరిగిందని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. మంగళవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం కామ్రేడ్ షేక్ నజీర్ అధ్యక్షతన వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మద్దికాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వ విధానాల వల్ల కార్మికులు, కర్షకులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడుదారులు యదేచ్ఛగా దేశ సంపదను అనుభవిస్తున్నారన్నారు. శ్రమజీవులకు ఎలాంటి కనీస సౌకర్యాలు తగిన విధంగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి దేశ లౌకికత్వాన్ని సమగ్రతను దెబ్బతీసేందుకు మతపరమైన విధానాలకు చర్యలు చేపట్టడం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, సామాజిక తరగతులకు తీరని నష్టం జరుగుతున్నదని అలాగే దేశాన్ని రక్షించాల్సిన కీలక బాధ్యతను నిర్వర్తించాల్సిన పాలకులు అది విస్మరించి తగిన విధంగా భద్రతను ఏర్పాటు చేయకుండా, నియామకాలు చేపట్టకుండా, ఉగ్రవాదులు పర్యాటకుల ప్రాణాలు బలి కొనడానికి కారణమయ్యారని ఆరోపించారు. ఏ లక్ష్యం లేకుండానే పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించి ఎంతో సాధించామని ప్రకటించుకోవడం సిగ్గుచేటన్నారు. సమావేశానికి ముందు ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, వనం సుధాకర్, కుంభం సుకన్య, వసుకుల మట్టయ్య, వరికుప్పల వెంకన్న, గోనె కుమారస్వామి, పెద్దారపు రమేష్, ఎన్ రెడ్డి హంసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలి

**ప్రజాపక్షం/నర్సంపేట :** సమాజ సేవలో ప్రతి ఒక్కరు ముందుండాలని రెడ్డి పరపతి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు అంద్రు రాజేంద్రప్రసాద్ రెడ్డి, రెడ్డి కుల రాష్ట్ర అధ్యక్షులు గోపు జయపాల్ రెడ్డిలు అన్నారు. నర్సంపేట పట్టణంలోని రెడ్డి పరపతి సంక్షేమ సంఘం కార్యాలయంలో 33వ వార్షిక సర్వసభ్య సమావేశంలో మంగళవారం సంఘం అధ్యక్షుడు కందిగోపాల్ రెడ్డి, ఎర్ర యాకుబ్‌రెడ్డిల అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం వార్షిక నివేదిక సభ్యులకు చదివి వినిపించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంఘంలో ప్రతి సభ్యులు పొదుపు, అప్పులు సకాలంలో చెల్లించి సంఘం నియమ నిబంధనలకు పాటిస్తూ సంఘాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. పేద విద్యార్థులకు ప్రోత్సహకాలను అందించాలన్నారు. అనంతరం నూతన కమిటీలను ఎన్నికల అధికారులు మోతె సమ్మిరెడ్డి, కొమ్మిడి రవీందర్ రెడ్డి లు నిర్వహించారు. నూతన కమిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కంది గోపాల్ రెడ్డి, పరపతి సంఘం అధ్యక్షులు ఎర్ర యాకుబ్ రెడ్డి, సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు తొగరు మల్లారెడ్డి, పరపతి సంఘం ఉపాధ్యక్షులు కట్కూరి జయపాల్ రెడ్డి, సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి నరసింహారెడ్డి, పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మనపల్లి కేశవరెడ్డి, సహాయ కార్యదర్శిగా రేమిడి శ్రీనివాస్ రెడ్డి, మోతె సంపత్ రెడ్డి, కోశాధికారిగా మల్లాడి రవీందర్ రెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్ రెడ్డి, మాధవరెడ్డి, మోహన్ రెడ్డి, జయపాల్ రెడ్డి, ప్రతాపరెడ్డి, తిరుపతిరెడ్డి, రాయుడు, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడి ఏకగ్రీవంగా ఎన్నికయ్యార్దు, కార్యాలయ మేనేజర్ జంగం తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/దుగ్గొండి :** మండలంలోని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు, ఎల్‌ఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయులకు వేసవి సెలవుల్లో భాగంగా సోమవారం నుంచి శనివారం వరకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని దుగ్గొండి జడ్పీఎస్‌ఎస్‌లో నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. శిక్షణా కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడును. తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం విషయాల్లో విద్యా సామర్థ్యం, ఎఫ్ఎల్ఎన్‌లపై రిసోర్స్ పర్సన్ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ప్రతీ విద్యార్థి తెలుగు, ఆంగ్లంలో చదవడం, రాయడం, గణితంలో చతుర్విద ప్రక్రియలు సాధించడం, పరిసరాల విజ్ఞానంలో భావనలు నేర్చుకునేలా రాబోయే విద్యా సంవత్సరంలో ప్రతీ ఉపాధ్యాయుడు శిక్షణలో నేర్చుకున్న ప్రతీ అంశాన్ని తరగతి గదిలో విద్యార్థులకు నేర్పి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాలబాలికలు ఫౌండేషన్ లిటరసీలో భాగంగా విద్యా సామర్థ్యాలను సాధించే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ ఉంటుందని మండల విద్యాధికారి ఎస్. వెంకటేశ్వర్లు తెలిపారు.

# నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

**ప్రజాపక్షం/నర్సంపేట :** నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేసే వరకు పోరాటం ఆగదని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులైన ఏఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు మోడం మల్లేశం, బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు హనుమకొండ శ్రీధర్, ఏఐటియుసి జిల్లా నాయకులు గుంపెల్లి మునీశ్వర్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్‌లు డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆల్ ట్రేడ్ యూనియన్‌ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానిన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ కోడ్‌ల రద్దు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ స్కీం వర్కర్ల క్రమబద్ధీకరణ, కనీస వేతనాల అమలు, నూతన పెన్షన్ విధానం రద్దు, ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణ కోసం దేశవ్యాప్తంగా కార్మిక వర్గం సంఘటితమై సార్వత్రిక సమ్మెకు మంగళవారం పిలుపునిచ్చాయని, కానీ దేశంలో జరుగుతున్న యుద్ధ పరిణామాలు దృష్టిలో పెట్టుకొని జూలై 9న సార్వత్రిక సమ్మె చేయాలని వాయిదా వేయడం జరిగిందని, అప్పటివరకు నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అక్కపెల్లి రమేష్, ఏఎఫ్‌టియు నాయకులు పైడి, మంద మల్లయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి రాజు, ఏఐటియూసి నాయకులు ఎడ్ల నాగులు, దాడువాయి, యూనియన్ జిల్లా నాయకులు నాయిని వేణు చంద్ తదితరులు పాల్గొన్నారు.

# అవార్డులను అందిస్తున్న జికె పౌండేషన్ నాయకులు




**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట మండలంలోని గురిజాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జీకె పౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అర్పిత మంగళవారం అందించారు. ఈసందర్భంగా అర్పిత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జికె పౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతు అందించడం అభినందనీయమన్నారు. ఈ అవార్డులతో విద్యార్థులలో పోటితత్వం పెంపొందుతుందన్నారు. బండారి స్వప్న 529/600 సాధించిన ప్రథమస్థానంలో నిలిచిదని, స్వప్నకు రూ. 7వేల నగదు, 526 మార్కులు సాధించిన పెద్దారపు జ్యోతికి రూ. 5వేలు, 522 మార్కులసాధించిన గజ్జెల తేజకు రూ. 3వేల చొప్పున అలువాల కుటుంబ పెద్దలు అలవాల లక్ష్మీ నర్సయ్యలు అందించారు. ఈకార్యక్రంలో గ్రామాభివృద్ధి కమిటీ పెద్దలు సాంబయ్య, అలువాల భాగ్యలక్ష్మీ, అలువాల వీరేందర్, శ్రీలతత, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమించాలి



**ప్రజాపక్షం/మరిపెడ :** ఎన్నో ఏళ్ళుగా పోరాడి సాధించుకున్న కార్మిక కర్షక గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధనాలపై ప్రజలు ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాణాల రాజన్న, గుండగాని మధుసూధన్, సిఐటియు జిల్లా నాయకులు కొండ ఉప్పలయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మరిపెడ తహసీల్దారుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. అనంతరం ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రంలతో అధికారంలోకి వచ్చినప్పటి నుండి పారిశ్రామిక, వ్యవసాయ రంగంలో తిరోగమన సంస్కరణలు, విధానాలనుఅమలు చేస్తోందని,నాలుగుకార్మిక కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనాలను పెంచాలని, గ్రామీణ ఉపాధి పనికి నిధులు పెంచాలని, ఆహార భద్రత చట్టాన్ని అమలు చేయాలని, రాజ్యాంగాన్ని కాపాడాలని, కౌలురైతులకు వడీ లేని రుణాలు ఒదించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మిక కర్షక గ్రామీణ పేదలను సమీకరించి ఆందోళన పోరాటం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుండగాని మధుసూధన్, కందాల శ్రీను, గంధసిరి యశ్వంత్, భయ్యానరేష్,బయ్య పవన్, ఎస్‌కె సోహెల్, సిఐటియు నాయకులు ఎర్ర వెంకన్న, కావెళ్ళ వెంకన్న, మమత, తదితరులు పాల్గొన్నారు.

## 31లోగా జల్‌శక్తి అభియాన్ పోర్టల్ వివరాలు నమోదు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** ఈనెల 31లోగా జల్‌శక్తి అభియాన్ పోర్టల్ వివరాలను నమోదుచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ జల్‌శక్తి అభియాన్‌పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆర్‌డబ్ల్యూఎస్, భూగర్భజలశాఖ, తదితర సంబంధిత శాఖల సమన్వయంతో పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా జల్‌శక్తి అభియాన్ పోర్టల్‌లో సరైన విధంగా నమోదు చేయాలన్నారు. జెడ్పీ సీఈవో మాధురీ షా, డిప్యూటీ జెడ్పీ సీఈవో సరిత, డీఆర్డీవో వసంత, డీఏవో రామారావు నాయక్, డీఈవో భోజన్న, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడదాం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడదామని శివరామకృష్ణ భజన మండలి వ్యవస్థాపక అద్యక్షులు, రిటైర్డ్ సీఐ ఏపీ రాజయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆర్య వైశ్య మహాసభ మండల అధ్యక్షులు కొత్తపెల్లి రాజయ్య స్వగృహంలో హనుమాన్ స్వాములకు బిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. శివరామకృష్ణ భజన మండలి వ్యవస్థాపక అద్యక్షులు, రిటైర్డ్ సీఐ ఏపీ రాజయ్య మాట్లాడుతూ మన ధర్మాన్ని సంస్కృతిని కాపాడడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. భక్తులు, గురుస్వాములు చింతల బాలయ్య, గుంటిపల్లి శ్రీనివాస్, మల్లిఖార్జున్, చంద్రమౌళి, నాగేందర్, రాజు, మల్లేష్, కరుణాకర్, మల్లేశం, రంగరాజు నవీన్ పాల్గొన్నారు.

## యువకుని ఆత్మహత్య

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:**మండలంలోని కూనూరు గ్రామానికి చెందిన రెంటాల రాజిరెడ్డి (32) అప్పుల బాధ భరించలేక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని జఫర్‌గడ్ ఎస్‌ఐ తెలిపారు. ఎస్‌ఐ వివరాల ప్రకారం కూనూరుకు చెందిన రాజిరెడ్డి తనకున్న రెండు ఎకరాలలో వ్యవసాయం చేసుకుంటూ మరో 5 ఎకరాలను కౌలుచేసుకున్నాడు.వ్యవసాయంలో ఆశించినంత దిగుబడి రాకపోవడంతో నష్టం రావడంతో భార్యభర్తల మధ్య చిన్నపాటి తగాదా రావడంతో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్‌ఐ తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి ఒక సంవత్సరం కుమారుడున్నారన్నారు.

## విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** విద్యార్థులకు ఉపాధ్యాయులు గుణాత్మక విద్యను అందించాలని క్వాలిటీ కోఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో హిందీ పండిట్ లకు ఐదు రోజుల వృత్యంతర శిక్షణను కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం జంగేడు లో మంగళవారం జిసిడిఓ వి.శైలజ అధ్యక్షతన ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్ హాజరై శిక్షకులను ఉద్దేశించి వారు మాట్లాడారు. తరగతి గదిలో ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానెల్ (ఐ ఎఫ్ పి) బోర్డ్‌లను వినియోగించి ఆసక్తికరంగా విద్యార్థులకు కన్నులకు కట్టినట్లుగా బోధించాలని, గుణాత్మక విద్యను అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన ఉపకరణాలను ఉపయోగించి వినూత్న పద్ధతిలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. శిక్షణ ఈ నెల 24 వరకు కొనసాగుతుందన్నారు. రిసోర్స్ పర్సన్‌లుగా శిరీష, షాషీద్, రమేష్, రాజారావు వ్యవహరించగా, జిల్లాలోని 86 మంది హిందీ పండిట్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా భరోసా సెంటర్ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి :** భరోసా సెంటర్ ఏర్పడి మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా భరోసా సెంటర్‌లో మహబూబాబాద్ జిల్లా ఎస్‌పి సుధీర్ రాంనాథ్ కేకన్ కట్‌చేసి మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ బాధితులు భరోసా సెంటర్‌కి వచ్చినప్పటి నుండి వారికి కావల్సిన అన్ని రకాల సహాయ సహకారాలు, అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని తెలిపారు. మూడ వార్షికోత్సవం సందర్భంగా 4గురు బాధితులకు తక్షణ సాయం క్రింద రూ.30వేలు ఎస్‌పి చేతుల మీదుగా అందజేశారు. బాధితులకు మూడేళ్ళ నుంచి సేవలు అందిస్తున్న భరోసా సెంటర్ ఎస్‌ఐ, సిబ్బందిని ఎస్‌పి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి తిరుపతి రావు, ఎస్‌బి సిఐ చంద్రమౌళి, టౌన్ సిఐ దేవేందర్, రూరల్ సిఐ సర్వయ్య, రూరల్ ఎస్‌ఐ దీపిక, భరోసా సెంటర్ ఎస్‌ఐ ఝాన్సీ, షీ టీం ఎస్‌ఐ సునంద, డిడబ్ల్యుఓ ధనమ్మ, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ నాగవాణి, భరోసా కేంద్రం సిబ్బంది జ్యోష్ణ, సాహిత్య, జయశ్రీ, బేబి, పార్వతి, రేణుక, మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి :** మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ జన్మదిన వేడుకలు మంగళవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్ రైల్వేస్టేషన్ సెంటర్‌లో సుమారు 500మందికి అన్నదాన కార్యక్రమం చేశారు. ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఫరీద్ మాట్లాడుతూ మానుకోట ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న శంకరన్న పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. మానుకోటకు మాజీ ఎమ్మెల్యే శంకరన్న చేసిన అభివృద్ధి, ప్రజల అభ్యున్నతికోసం తన సంకల్పం ఇంకా జన హృదయాల్లో నిలిచే ఉన్నాయి కాబట్టే ప్రజలు ఇప్పటికీ తనను, తాను చేసిన మంచి పనులను గుర్తుపెట్టుకుని శంకరన్నను ఆశీర్వదిస్తున్నారని ఆయన తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ స్వయంగా పాల్గొని పేదలకు అన్న వడ్డించారు.

## మల్లూరు నరసింహుడి హుండీల లెక్కింపు పూర్తి



**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన మల్లూరు శ్రీ హేమాచల శ్రీ లక్ష్మీనృసింహ స్వామి 2025 స్వామివారి బ్రహ్మోత్సవాలు భాగంగా స్వామి వారికి భక్తులు సమర్పించిన కానుకలు మొక్కుబడులు హుండీలు 27.03.2025నుండి19.05.2025 వరకు అనగా 57 రోజులు మంగళవారం మొత్తం హుండీలు 15 లెక్కింపు చేయగా 10,26,410 అక్షరా పదిలక్షల ఇరవై ఆరువేల నాలుగు వందల పది రూపాయలు ఆదాయం ఆలయానికి సమకూరింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రావణపు సత్యనారాయణ పరిశీలకులుగా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయం నుండి యు శేఖర్ దేవస్థానం అర్చకులు సిబ్బంది మణుగూరు పాల్వంచ కొత్తగూడెం నుండి శ్రీవారి సేవ బృందం వారు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/గూడూరు :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ సహకారంతో సీసీ రోడ్డు పనులు సోమవారం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వాంకుడోత్ నవీన్ నాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా నవీన్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోనికి వచ్చినప్పటి నుండి గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వారు అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టి నుండి 2 లక్షల రుణ మాఫితో పాటు ఉచిత విద్యుత్ 500 గ్యాస్ రైతులకు 500 బోనస్ గ్రామాలో అనేక సంక్షేమ పథకాలు తెచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికీ దక్కుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో గుగులోత్ వాలియా భూక్య తౌరియా లావుడియా బానోత్ సంతోష్ బాదావత్ కృష్ణ బాదావత్ పవన్ బాదావత్ నగేష్ తదితరులు పాల్గోన్నారు.

## దివ్యాంగులు మీ–సేవ కేంద్రంలో పేర్లను నమోదు చేసుకోండి



**ప్రజాపక్షం/గూడూరు :** వికలాంగులు యూనిట్ ఐడెంటిఫికేషన్ అనగా నూతనంగా కార్డు లేని వారు స్థానిక మీ సేవ కేంద్రాల్లో తమ యొక్క పేర్లును నమోదు చేసుకోవాలని వికలాంగు హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి కోరారు.గూడూరు మండల కేంద్రంలో వికలాంగుల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంనికి గుర్రం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మానుకోట వికలాంగుల హక్కల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి హాజరై మాట్లాడుతూ వికలాంగులు యూనిట్ ఐడెంటి నూతన కార్డు లేని వారు స్థానిక మీ సేవ కేంద్రాల తమ యొక్క పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.మానుకోట జిల్లా ఏరియా ఆసుపత్రి డాక్టర్లు తెలుపుతారని కాబట్టి వికలాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సర్టిఫికెట్స్ చదివిన వారు యూనిట్ ఐడెంటి కార్డులు వికలాంగుల సదరం సర్టిఫికెట్ కలిగిన వారందరూ అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమేష్ శ్రీరాములు పాల్గోన్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలి ఎంఇఒ



**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు కృషి చేయాలని ఎంఈవో రఘునందన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పీఎస్‌హెచ్‌ఎం ఉపాధ్యాయులకు ఐదు రోజుల వృత్యంత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళవారం ఉపాధ్యాయులకు తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం అంశాలలో ప్రతి అంశానికి ఇద్దరు అనుభవజ్ఞులైన ఆర్పీల సహాయంతో ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ లక్ష్యాలను, వాటిని తరగతి గదిలో విద్యార్థులకు అందజేసి సామర్థ్యాలను క్షుణ్ణంగా సెషన వారీగా ఆర్పీలు ఉపాధ్యాయులతో కలిసి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవో హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీలు రామానుజ, సోమయ్య, వెంకటేశ్వర్లు, మహేందర్, సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ స్వాముల శోభయాత్ర



**ప్రజాపక్షం/చిట్యాల:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నైన్ పాక, చిట్యాల, రామ్నగర్ కాలనీ, గోపాలపురం పలు గ్రామలాలో మంగళవారం పూరవీధుల వెంబడి అంగరంగ వైభవంగా హనుమాన్ స్వాములందరూ హనుమాన్ పాటలతో భక్తి పరవశమైన నగర సంకీర్తన చేస్తూ శోభ యాత్ర ఘనంగా నిర్వహించారు. రామనామ స్మరణాలతో శోభయాత్ర కోలాహలంగా సందడి చేశారు. గ్రామాలలోని భక్తులు హనుమాన్ దీక్ష స్వాములకు మంగళహారతు లతో ఘనంగా స్వాగతం పలికి స్వామి వారికి కొబ్బరి కాయలు, కానుకలు సమర్పించారు. రామనామ స్మరణాలతో గ్రామాలలో భక్తి పరమైన పండగ వాతావరణం నెలకొంది.

# పనికరలో హనుమాన్ నగర సంకీర్తన



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర లో మంగళవారం ఆంజనేయ స్వామికి విశిష్టమైన రోజుగా భావించి గ్రామం లోని హనుమాన్ మాలాధారులు గ్రామంలో ఉదయం 8 గంటల నుండి నగర సంకీర్తన చేసి గ్రామంలోని అన్ని దేవాలయాలలో పూజా కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టారు. గురు స్వాములు చాట్ల సారంగం, సముద్రాల అనిల్, ఘనగాని మధు ల ఆధ్వర్యంలో హనుమాన్ మాల ధరించిన పత్రిక విలేకరులు కొత్త రవీందర్ రెడ్డి ,దేసు.లక్ష్మణ్ , లు ఈ శోభ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురు స్వాములు మాట్లాడుతూ, ప్రతి ఏటా గ్రామంలో 30 నుండి 50 మంది స్వాములు హనుమాన్ దీక్ష తీసుకుంటారని నియమనిష్టలతో ఇరు సంధ్యలు చన్నీళ్లస్నానాలు ఆచరించి పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. దీక్ష ఎంతో కష్టమైనదని స్వామి వారి ఆశీస్సులతో ఏ కష్టం లేకుండా కొనసాగుతున్నాదని గురు స్వాములు తెలిపారు.అనంతరం పూజారిబూరుగుపల్లిభవిశాస్త్రఆధ్వర్యంలో హోమం నిర్వహించారు.కన్నె, కత్తి, గద, గురు, హనుమాన్ స్వాములు బుర్ర సతీష్, రాచకొండ యాద గిరి, పైండ్ల మధు, మెండే కుమారస్వామి, కోల సతీష్, దామెర కొండ లక్ష్మీనారాయణ, పవన్, తరుణ్,ప్రవీణ్,హరీష్,దీక్షిత్రెడ్డి,రాము, శ్రీకాంత్, అభి, స్వామివారి సన్నిధికి వెళ్ళిపోయారు.

# పుష్కరాల భక్తులకు అన్నదానం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాలకు వెళ్లే భక్తులు తప్పకుండా కమలాపురం క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఉచిత అన్న ప్రసాదాలను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. గత ఆరు రోజుల నుండి వివిధ స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన ప్రసాదాలను మంగళవారం మధ్యాహ్నం భక్తులకు ఎమ్మెల్యే వడ్డించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. సోలీస్ ఐకేర్ హాస్పిటల్ హైదరాబాద్, దాతల సహకారంతో ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. గత ఆరు రోజుల నుండి ఉచిత అన్న ప్రసాదాలను ప్రతిరోజు సుమారు రెండు వేల మందికి అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత అన్న ప్రసాదాలను 26 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు వచ్చి పోయే భక్తులు కమలాపూర్ క్రాస్ రోడ్డు దగ్గర ఆగి భోజనం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం అక్కడున్న అధికారులు, భక్తులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ మెంబర్ సుంకరి రామచంద్రయ్య, పీసీసీ సభ్యులు చల్లూరు మధు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలి

**ఎంఇఒ కోడెపాక రఘుపతి**



**ప్రజాపక్షం/చిట్యాల:** మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలలో పని చేస్తున్న ఎల్ఎఫ్ ఎల్ హెచ్ ఎం లు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణను మంగళవారం ఎంఈఓ కోడెపాక రఘుపతి ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ఈనెల 24 వరకు 5 రోజుల పాటు స్థానిక ఉన్నత పాఠశాలలో ఉదయం 9 30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. సకాలంలో హాజరై వృత్తి, బోధన నైపుణ్యం మెరుగు పరచుకొని పిల్లల విద్య అభివృద్ధికి పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్పి కుసుమపు కిరణ్ కుమార్, మండల రిసోర్స్ పర్సన్స్ సదానందం, నాగరాజు, చక్రపాణి, మహేందర్, అనిల్ కుమార్, శ్రీనివాస్, హరి ప్రసాద్, వీరస్వామి, ఎమ్మార్సీ సిబ్బంది హరీష్, నరేష్, సీఆర్పీ తిరుపతి పాల్గొన్నారు.

# జనగామ చౌరస్తాలో బహిరంగ చర్చకు సిద్ధం

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి**

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** అసలు బాధితుడే కాని వ్యక్తితో అక్రమ పిటిషన్ ఇప్పించి నన్నే కాదు మొత్తం కాంగ్రెస్ పార్టీనే బదనాం చేసే కుట్రలను సొంత పార్టీ నాయకులే చేస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై, మాజీ ఎమ్మెల్సీ నాగపురి కిరణ్‌పై జనగామ పోలీస్ స్టేషన్‌లో సీఐ దామోదర్‌రెడ్డికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ విషయంలో అసలు చెక్కులకు సంబంధం లేని వ్యక్తి అయిన సాగర్‌తో బలవంతంగా అక్రమ పిటిషన్ వేయించారన్నారు. మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన కర్రోళ్ల జ్యోతికి రావాల్సిన చెక్కును ఇవ్వాలంటే రూ.25వేలు పట్టుకుని రండని తాను సాగర్ అనే వ్యక్తికి ఫోన్‌చేసినట్లు తమపై తప్పుడు అభియోగం మోపినట్లు తెలిపారు. కేవలం బాల్‌రెడ్డి, కిరణ్ మీద మాత్రమే కాదు కాంగ్రెస్ పార్టీనే భ్రష్టు పట్టించాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. తాను చెక్కుల కొరకు డబ్బులు డిమాండ్ చేసినట్లు జనగామ చౌరస్తాలో బహిరంగ చర్చచేసి అంబేద్కర్ విగ్రహం ఎదుట సాక్షిగా రుజువు చేయాలని, అది కూడా బలవంతపు పిటిషన్ ఇప్పించి ప్రతి నాయకుడు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఏ వ్యక్తి అయితే పిటిషన్ వేశాడో అతనే తనకు వీడియో చేసి పంపించాడని అందులో తనకు చెక్కు వస్తుందంటే డీసీపీ ఆఫీస్‌కు వెళ్లామని అక్కడ వారే తనకు సంబంధం లేని విషయంలో పిటిషన్ ఇప్పించారని, తనకు ఏం సంబంధం లేదని ఆ వీడియోలో వివరణ ఇవ్వడం జరిగిందన్నారు. కావున ఇప్పటికైనా నిజానిజాలు నాయకులు, కార్యకర్తలు తెలుసుకోవాలన్నారు.

# మృతుని కుటుంబానికి చేయూత

**ప్రజాపక్షం/మంగపేట:** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మంగళవారం మంగపేట మండలంలోని వాగుడ్డుగూడెం గ్రామానికి చెందిన బుడుగుల రమేష్ తండ్రి బుడుగుల పిచ్చయ్య కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజ సూర్య చొరవతో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఎడ్ల నరేష్ వారి కుటుంబానికి 25 కేజీల బియ్యం కొంత ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ గౌరవ అధ్యక్షులు జంగం భానుచందర్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు బోడ జయరాజు , మద్దెల ప్రవీణ్, బూర్గుల సతీష్, గద్దల సాయి బిల్లాటి నరేష్, మూగల చంటి, బందు రాము, గద్దల మురళి, భూక్యా కుమార్, కంగాల నాగ చైతన్య బోడ రామచంద్రం పాల్గొన్నారు.

# నిరుపేదలకు భరోసా

**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండల పరిసర ప్రాంత ప్రజలకు కష్టం వస్తే ఓ చుట్టంగా మేమున్నామంటూ ఆర్థిక సహాయాన్ని అందిస్తూ మనోధైర్యాన్ని కల్పిస్తూ అందరికీ అయిన వారిలా కష్టాల్లో ఉన్నవారి సహాయం చేయడం తమ బాధ్యతగా తెల్సి ఎన్నో వందల కుటుంబాలకు సహాయం అందిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ సేవలను ప్రజలు ప్రశంసిస్తున్నారు. శ్రీ లక్ష్మీ నరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ సేవలలో భాగంగా ఇటీవల అనారోగ్యంతో మరణించిన శానం అచ్చయ్య కుటుంబానికి సహాయంగా 50 కేజీల బియ్యం దశదిశ కర్మలకు సహాయంగా అందించారు. ఇటీవల వడదెబ్బ వల్ల మరణించిన బుడుగుల పిచ్చయ్య కుటుంబానికి 50 కేజీల బియ్యం దశదిశ కర్మలకు సహాయంగా అందజేశారు.

# ఉపాధ్యాయులకు శిక్షణ



**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని హై స్కూల్ ఆవరణలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఓరియంటేషన్, కెపాసిటీ బిల్డింగ్, అనే అంశాలపై ప్రాథమిక స్థాయి పాఠశాలల ఉపాధ్యాయులు, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులకు, ఐదు రోజుల ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. శిక్షణ కార్యక్రమం మండల విద్యాధికారి రత్నమాల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం , విద్యాశాఖ ఆధ్వర్యంలో వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలల పున ప్రారంభానికి ముందే ఉపాధ్యాయులకు తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం పై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లచే శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాల స్థాయికి తీసుకువెళ్లి విద్యార్థులకు సబ్జెక్ట వారీగా నేర్చుకున్న అంశాలను బోధించి విద్యార్థులను విషయపరిజ్ఞానంలో మంచి తర్ఫీదును ఇవ్వాలని, అదేవిధంగా నాణ్యమైన విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని, రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో, విద్యార్థుల నమోదు పెంచి సబ్జెక్టుల వారిగా మెరుగైన అభ్యసన ఫలితాలను సాధించాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ ప్రతాప్, వీరన్న నాయక్, మాధవి, లక్ష్మీ ప్రసన్న, శ్రీనివాస్, అరుణ్, రామ్మోహన్, శంకరయ్య, నెక్కొండ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రంగారావు, అదే విధంగా వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కట్టు బానిసలుగా మార్చే చట్టాలను ఉపసంహరించాలి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కార్మికులను కట్టు బానిసలుగా మార్చే చట్టాలను ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసి, టిఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, బొట్ల బిక్షపతి డిమాండ్ చేశారు. 20న జరగవలసిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను దేశ ప్రస్తుత పరిస్థితుల దృశ్య ఈ సమ్మెను జులై 9 కి వాయిదా వేసిన సందర్భంగా మంగళవారం జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఏఐటీయుసి, టిఎంఆర్పిఎస్, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హనుమకొండ లోని అంబేద్కర్ సెంటర్ విగ్రహం ముందు నిరసన ధర్నా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఎంఆర్పిఎస్, ఏఐటీయుసి అధ్యక్షులు బొట్ల బిక్షపతి మాదిగ, వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని అదేవిధంగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కుల చట్టాలను 4 కోడ్ లుగా విభజించి బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు భారీ పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా చట్టాలు మార్చడం వల్ల కార్మికులు మరింత శ్రమ దోపిడీకి గురయ్యే అవకాశం ఉందని, దీనికి తోడు గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలు పెరగడంతో కార్మికులకు వచ్చే వేతనం సరిపోక అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కోరారు. అదేవిధంగా పెరిగిన నిత్యావసర ధరలను తగ్గించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బొక్క ఏలియా, మున్సంగి రఘు,ఎండి ఎగ్బాల్, మేకల దేవేందర్ యాదవ్,బొచ్చు సదానందం, డెంగు దామోదర్, ఎస్కే షమీం, జీ రవి, వైమూర్తి రాజు, కొడకండ్ల లక్ష్మి , వి ఉపేంద్ర, మాదర్శి రజిత, ఏ విమల, మేకల శంకర్, అలవాల ప్రవీణ్, చెట్ల వేణు కుమార్, మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

## ఉపాధి హామీ 2005 చట్ట ప్రకారం

ఉపాధి హామీ 2005 చట్టం ప్రకారం ఉపాధి కూలీలకు పని కల్పించని యెడల ఉపాధి హామీ లబ్ధిదారులు పనిని కోరగా 15 రోజుల లోపు పనిని కల్పించని యెడల సగం కూలి రేటు ను సంబంధిత ప్రభుత్వ అధికారుల జీతభత్యముల నుండి చెల్లించవలసి ఉంటుందని ఉపాధి హామీ 2005 చట్టం ప్రకారం షెడ్యూల్ టు లో ఆమోదించడం జరిగింది. అధికారులు ఈ చట్టాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు పని కల్పిస్తూ బాధ్యతగా పని చేయాలని వారు తెలిపారు.

## వడదెబ్బతో ఒకరు మృతి

**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండల కేంద్రానికి చెందిన భామండ్లపల్లి కుమారస్వామి (40) మంగళవారం వడదెబ్బతో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న కుమారస్వామి సోమవారం మధ్యాహ్నం సమయంలో బయట పనికి వెళ్లి వచ్చి అలసటకు గురయ్యాడు. ఇంట్లో ఎవరికీ చెప్పకుండా నిద్రకు ఉపక్రమించాడు. మంగళవారం ఉదయం అతడిని లేపే ప్రయత్నం చేయగా కుమారస్వామిమృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

## మనోహర్‌కు వీల్‌చైర్ అందజేత

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ ముచ్చర్లకు చెందిన బొక్క మనోహర్ పక్షవాతంతో కాళ్లు, చేతులు పడిపోగా మంగళవారం హన్మకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో అతనికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వీల్ చైర్ అందచేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా పీసీసీ అబ్జర్వర్ మక్సూద్ అహ్మద్, కాంగ్రెస్ నాయకులు, సహృదయ వృద్ధాశ్రమ ఛైర్మన్ మహ్మద్ యాకూబ్ చోటే, హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నర్సింహారెడ్డి, ఆత్మకూరు మార్కెట్ వైస్ ఛైర్మన్ తంగెళ్ల పల్లి తిరుపతి, హసన్‌పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, మదన్‌గౌడ్, శ్రీరాం, గౌరె కిరణ్, ముచ్చెర్ల గ్రామ కాంగ్రెస నాయకుడు మట్టెడ భర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మిన్నంటిన శ్రీరామ నామస్మరణ

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** హనుమాన్ మాలధారణ స్వాముల ఆధ్వర్యంలో నల్లగుంట గ్రామంలో శ్రీ రామాలయ ప్రాంగణం నుండి స్వాములు హనుమాన్ సంకీర్తనలను కీర్తిస్తూ,చాలీసా పారాయణం చేస్తూ ఆధ్యాత్మిక భక్తి గేయాలు, కోలాటాలతో మంగళవారం నల్లగుంట గ్రామం లో నగర సంకీర్తన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.అంతకు ముందు ఆలయంలో హనుమాన్ స్వామికి పూజలు నిర్వహించారు. ఉదయం 7:35 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గ్రామంలోని పుర వీధులు గుండా "శ్రీరామ జయ రామ జయజయరామ, శ్రీ హనుమ జై హనుమ జయ జయ హనుమ"అంటూ నగర సంకీర్తన కొనసాగింది. నగర సంకీర్తనకు స్త్రీలు మంగళ హారతులతో స్వాగతం పలికి నీళ్లు పోశారు.ఈ సందర్భంగా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని గురు స్వాములు నాగుల రవి,రామగిరి శ్రీనివాస్ మరియు స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వాములు గురు స్వాములు నాగుల రవి, రామగిరి శ్రీనివాస్, బోజ్జం సత్యపాల్ రెడ్డి, కాంతాల సమ్మిరెడ్డి, అలెటీ సతీష్, ముదాం కృష్ణ, గట్టు ప్రశాంత్,బండి దేవేందర్, ఇటికాల భద్రయ్య, చిమ్మనపల్లి రమేష్, ఇటికాల రమేష్, కన్య స్వాములు బరాబరి భిక్షపతి,గంప వినోద్, పోరీకరవి,నూనవత్‌అభినాశ్,గట్టు శ్రీమాన్ష గౌడ్, బుర్ర సాయి శ్రీహాస్ పాల్గొన్నారు.

# ప్రజలందరూ భక్తిభావాన్ని పెంచుకోవాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్తన్న



**ప్రజాపక్షం/గణపురం:** ప్రజలందరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని, శ్రీరామ భక్తుడైన హనుమాన్ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రం లోని గణపసముద్రం చెరువు కట్టపై కొలువుదీరిన శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు బోనాల రాజమౌళి ఉమాదేవి దంపతుల ఆధ్వర్యంలో గత నాలుగేళ్లుగా హనుమాన్ స్వాములకు బిక్ష ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన బిక్ష మహా అన్న ప్రసాదం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్తన్న మాట్లాడుతూ ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకోవడం ద్వారా మానవ విలువలు పెరుగుతాయన్నారు. దీక్ష చేపట్టడం ద్వారా మానసిక రుగ్మతలు తొలగడంతో పాటు ఎదుటి వారికి మేలు చేయాలనే మనస్తత్వం అలవాటు అవుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలపై ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. గత నాలుగేళ్లుగా బోనాల రాజమౌళి దంపతులు ఇలాంటి కార్యక్రమాలు పూజా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు.

# ఆయిల్‌పామ్ సాగుతోనే అధిక లాభాలు

### హార్టికల్చర్ అధికారి సుస్మిత




**ప్రజాపక్షం/హసన్ పర్తి :** రైతులకు భవిష్యత్తు భరోసాగా ఆయిల్ ఫామ్ సాగు మారబోతున్నదని హార్టికల్చర్ అధికారి సుస్మిత అన్నారు. ఉద్యాన శాఖ, కేఎన్ బయో సైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రైతు వర్ణం రవీందర్ రెడ్డి ఆయిల్ ఫామ్ క్షేత్రంలో రైతులకు అవగాహన కార్యక్రమం హసన్ పర్తి మండల పరిధిలోని గుంటూరు పల్లి(పెంబర్తి రెవెన్యూ గ్రామం) గ్రామంలో మంగళవారం నిర్వహించగా హనుమకొండ డివిజన్ ఆర్టికల్చర్ అధికారి సుస్మిత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భవిష్యత్తులో ఆయిల్ ఫామ్ 100శాతం భరోసా కల్పిస్తుందనితెలిపారు. ఎరువుల నీటి యజమాన్య పద్ధతులు డ్రిప్ ద్వారా ఎరువులు పంపే విధానాన్ని ,రైతులకు వేసవిలో ఆయిల్ ఫామ్ పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఆయిల్ ఫాం సాగు చట్టబద్ధతతో కూడుకున్నదని రైతులు సందేహ పడాల్సిన అవసరం లేదనిమంచి యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడికికృషి చేయాలని అన్నారు. ఇంకా 2025–2026 సంవత్సరమునకు కొత్తగా విస్తీర్ణం పెంచేందుకు రైతులు ముందుకు రావాలని కోరారు. సాగు చేసే రైతులకు ఆయిల్ ఫామ్ టన్నుకు ధర 21000 రూ.లుఉంది అని తెలిపారు. ఆయిల్ ఫామ్ కొనుగోలు కేంద్రాలు ప్రస్తుతానికి భీమదేవర పల్లి మండలంలోని కొత్తపెల్లి గ్రామం, ఎల్కతుర్తి మండలం లోని భావుపేట గ్రామంలో ఆయిల్ ఫామ్ గెలల కొనుగోలు కేంద్రాలను కేన్ బయో ప్రైవేట్ కంపెనీవారురెండు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కె ఎన్ జిల్లా మేనేజర్ రంజిత్, ఫీల్డ్ ఆఫీసర్ మహీపాల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను బూత్ స్థాయి నుండి బలోపేతం చేస్తా

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతీ ఒక్క కార్యకర్త కలిసి కట్టుగా పనిచేయాలని.. కాంగ్రెస్ కమిటీల ఎన్నికలు పండుగ వాతావరణంలో జరుపుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని 56వ డివిజన్ గోపాల్‌పూర్ కళా బ్యాంకెట్ హాలులో 1, 2, 44, 45, 46, 55, 56, 64, 65, 66వ డివిజన్లతోపాటు ఐనవోలు, హసన్‌పర్తి మండలాల పరిధిలోని నాయకులు, కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, టీపీసీసీ అబ్జర్వర్ మక్సూద్ అహ్మద్, టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్‌రావు పాల్గొని నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. టీపీసీసీ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళన చేపట్టడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు నూతన అధ్యక్ష కమిటీల ఎంపికపై కసరత్తు ముమ్మరంగా జరుగుతోందని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ ఈ తరుణం ఉపయోగకరంగా ఉండబోతుందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి పాత, కొత్త నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేసి ఉత్తమ ఫలితాలను అందించారని ప్రజలకు.. పార్టీకి వారధులుగా నిలిచిన వారికి ఈ కార్యక్రమం ద్వారా నూతన ఒరవడి తీసుకరావాలని పిలుపునిచ్చారు. క్యాడర్ బేసిక్ ఎన్నికలే పార్టీకి పునాది అని సామాజిక సమీకరణ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం ముఖ్యమన్నారు. ఎంపిక , ఎన్నిక పద్ధతిలో పార్టీ కమిటీలో నియామకం చేయాలన్నారు. గెలుపు గుర్రాలకే ప్రజాప్రతినిధులుగా పోటీ చేసే అవకాశం కల్పిస్తామన్నారు. క్యాడర్ బాగుంటే పార్టీ బాగుంటుందని చెప్పడానికి వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నిదర్శనమన్నారు. క్యాడర్ కృషి తోనే ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో మెజార్టీ పెరిగిందని కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం సామాజిక న్యాయం, కుల గణనను చేసింది కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్‌లో క్యాడర్‌కు గౌరవం ఉంది. పార్టీ జెండా పార్టీని గెలిపించే వారే నిజమైన కాంగ్రెస్ వాదులు అన్నారు. కింది స్థాయి నుంచి వస్తేనే నాయకులుగా ఎదుగుతారన్నారు. గ్రూపులు పెట్టవద్దని కష్టపడ్డ కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందన్నారు. 2017కు ముందు నుంచి పార్టీ మారకుండా కాంగ్రెస్‌లో కష్టపడ్డ వారికి బ్లాక్ అధ్యక్షులు, మండల, డివిజన్, గ్రామ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. నేను కూడా విద్యార్థి దశలో బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తోకల దేవేందర్‌రెడ్డిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంస్థ ఎన్‌ఎస్‌యూఐలో చురుకుగా పనిచేశానన్నారు. టీపీసీసీ లీగల్ సెల్ వైస్ ఛైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నర్సింహారెడ్డి, 56వ డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక హారతి సానుకూల చైతన్యం కల్గిస్తుంది

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/కాళేశ్వరం** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాల సందర్భంగా 6వ రోజు సరస్వతి నవరత్న మాలా హారతి మహోత్సవంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ప్రకాశవంతమైన దేవీ ఆరాధనకు కేంద్రంగా నిలిచిన సరస్వతి నవరత్న మాలా హారతి మహోత్సవం 6వ రోజు అత్యంత వైభవంగా జరిగింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సరస్వతి అమ్మవారి హారతిని వీక్షించి దివ్యదర్శనం పొందారు. గత 6 రోజులుగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే లు పుష్కరాల ఏర్పాట్లు పర్యవేక్షణ చేస్తూ భక్తులకు సౌకర్యాలు కల్పనపై ప్రత్యేక ఫోకస్ చేస్తున్నారని ఏర్పాట్లు పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న 6 రోజులు చాలా ముఖ్యమని భక్తులు రద్దీ పెరిగే ఆవకాశం ఉందని ఎలాంటి లోటుపాట్లు రానీయొద్దని సూచించారు. ఇంటిలిజెన్స్ డిజి శివధర్ రెడ్డి దంపతులు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దంపతులు, తల్లిదండ్రులు,ఎస్పి కిరణ్ ఖరే,మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

## పిల్లలకు చట్టాలపై అవగాహన

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఛైర్మన్, ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి విక్రమ్ బాల సదన్ చిల్డ్రన్స్ హోమ్ ఫర్ గర్ల్స్‌ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఎల్‌ఎస్‌యూసీ చట్టంపై పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాల సదన్ హోమ్ ఫర్ చిల్డ్రన్స్ సూపరిండెంట్, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌ను రద్దు చేయాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న అన్నారు. మంగళవారం పీఎం మోదీ సర్కార్ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసనను పార్టి జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ అధ్యక్షతన నిర్వహించారు.అనంతరం ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వైద్య ఆరోగ్యశాఖ సూపరిండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు ప్రశాంత్, రాజమణి, శోభ, స్వప్న, మంజుల, కవిత, అనిత, కల్పన, మమత, మల్లేష్ రాజ్, శివరాత్రి రాజు, ఎండీ మునీర్, శ్రీను పాల్గొన్నారు.

## దయాకర్‌రావును విమర్శించడం సరికాదు

**ప్రజాపక్షం/తొర్రూరు :** కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఝాన్సీరెడ్డి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును, బీఆర్ఎస్ పార్టీని విమర్శించడం సరికాదని బీఆర్ఎస్ తొర్రూరు మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ కార్యాలయంలోపాలకుర్తి నియోజకవర్గం లోని పాలకుర్తి, పెద్దవంగర, దేవరుప్పుల, కొడకండ్ల, రాయపర్తి, తొర్రూరు మండలాల్లోని పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి నిన్న కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సందర్భంగాసమావేశంలో దయాకర్‌రావును బెదిరించే విధంగా మాట్లాడటాన్ని ఖండిస్తున్నామని బీ ఆర్ఎస్ నాయకులన్నారు. తొర్రూరు మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,టౌన్ వర్కింగ్ అధ్యక్షుడు అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు,జిల్లానాయకులుశామకూరిఅయిలయ్య, టౌన్ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్‌గౌడ్, మాజీ వార్డు సభ్యులు కర్నె నాగరాజు, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కె.అంకూష్ ఉన్నారు.

# కూతురి పెళ్లికి డబ్బులు లేక తండ్రి ఆత్మహత్య

**ప్రజాపక్షం/ హత్నూర :** కొద్ది రోజుల్లో జరిగే కూతురి పెళ్లికి డబ్బులు దొరకక తీవ్ర మనస్థాపంతో తండ్రి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామములో సోమవారం నాడు రాత్రి చోటుచేసుకుంది. హత్నూర ఎస్సై శ్రీదర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కాసాల గ్రామానికి చెందిన మాదవ పెంటయ్య, (50) కుమార్తె పెళ్లి ఈ నెల 29 న నిర్ణయించగా పెళ్లి ఖర్చులకు సరిపడా డబ్బులు దొరకక బాదపడుతూ పొలానికి వెళ్లి విషమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబీకుల గమనించి అపస్మారక స్థితిలో కనిపించిన పెంటయ్యను నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సోమవారం రాత్రి మృతి చెందినట్లు డాక్టర్ తెలిపినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి కొడుకు ఇచ్చిన కంప్లైంట్ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# మద్యం లారీ బోల్తా డ్రైవర్ మృతి

**ప్రజాపక్షం/ హత్నూర :** మద్యం లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడి ,మద్యం లారీ నడుపుతున్న డ్రైవర్ మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం చందాపూర్ గేట్ వద్ద సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. హత్నూర ఎస్సై శ్రీదర్ రెడ్డి, తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రం బీదర్ ఔరాద్ తాలుకా చింతకి గ్రామానికి చెందిన ప్రవీణ్ (23) లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. సోమవారం సాయంత్రం శివంపేట లోని బీర్ ఫ్యాక్టరీకి వెళ్లి లారీ లోడ్ చేసుకొని కరీంనగర్ కు బయలుదేరాడు. హత్నూర మండలం చందాపూర్ గేటు దగ్గర ఎదురుగా వస్తున్న బైకును తప్పించబోయి క్వర్టు ఢీకొని రోడ్డుకు వెలుపల లారీ పడిపోయింది. మృతుడి తల్లి కంప్లైంట్ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీదర్ రెడ్డి తెలిపారు.

# కొండాపూర్‌లో ముగిసిన భూ భారతి సదస్సులు

- 1716 దరఖాస్తులు స్వీకరణ
- కొండాపూర్ తహసీల్దార్ బి. అశోక్



**ప్రజాపక్షం/ కొండాపూర్ :** కొండాపూర్‌లో భూ భారతి సదస్సుల్లో 1716 దరఖాస్తులు వచ్చినట్లు ,భూభారతి సదస్సులు ముగిసినట్లు కొండాపూర్ తహసీల్దార్ బి. అశోక్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నికైన ఈ నెల 5 తేది తొగరపల్లి గ్రామంలో ప్రారంభమై సోమవారం 19వ తేదిన మల్కాపూర్ గ్రామంలో భూ భారతి సదస్సులు ముగిశాయి. గ్రామాల వారిగా తొగర్పల్లి 125 ,అలియాబాద్ 35,గారకుర్తి 31, గిర్మాపూర్ 10, గోపులారం 51, హరిదాస్‌పూర్ 45, తేర్పోల్ 105, మాచపల్లి 22, గడి మల్కాపూర్ 14, గొల్లపల్లి 55, మునిదేవునిపల్లి 143, గుంతపల్లి 38, సి .కోనాపూర్ 68, గంగారం 86, మన్సాన్‌పల్లి 61, మహ్మదాపూర్ 183, సైదాపూర్ 148, మారేపల్లి 54, కుతుబ్‌షాహి పేట్ 16, అనంతసాగర్ 100, కొండాపూర్ 162, మల్లేపల్లి 67 , మల్కాపూర్ 97, కొండాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో 1716 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో భూ భారతి కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. వచ్చిన దరఖాస్తులన్నింటిని పరిశీలించి 30 రోజుల్లో భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. రైతులు ఓపికగా దరఖాస్తులు చేసుకున్నందుకు రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును స్వీకరించిన రెవెన్యూ సిబ్బందిని అధికారులను అలాగే అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసిన పోలీసు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# అంతర్జాతీయ ప్రామాణికరణ సంస్థ ద్వారా సర్టిఫికెట్



**ప్రజాపక్షం/ హత్నూర:** అంతర్జాతీయ ప్రామాణికరణ సంస్థ ద్వారా అజయ్ మారుతిరావు సర్టిఫికేట్ అందుకున్నారు. మండల కేంద్రమైన హత్నూర గ్రామానికి చెందిన పొలిటికల్ స్ట్రాటజీ నిర్వాహకుడు యూత్ మోటివేటర్ అజయ్ మారుతీరావు బుదవారం అంతర్జాతీయ సంస్థ (ఐఎస్ఓ) సర్టిఫికేట్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 16 అసెంబ్లీ నియోజకవర్గాలు , 3 పార్లమెంట్ నియోజకవర్గాలు, పలు మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలలో క్షేత్ర స్థాయిలో కీలకమైన సమస్యలను గుర్తించి శాస్త్రీయ పద్దతిలో పలు సూచనలను నివేదికలతో పాటు కాంపెయిన్ మేనేజ్మెంట్ ,పబ్లిసిటీ డిజిటల్ కాంపెయిన్ సర్వీస్ లో అంతర్జాతీయ ప్రమాణాలు పాటించినందుకు ప్రముఖ అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థ (ఐ.ఎస్.ఓ ) సర్టిఫికెట్ ను అందజేసి గౌరవించడం జరిగిందని తెలిపారు. అద్భుతమైన మేనేజ్మెంట్ తో చేపట్టిన సేవలకు గుర్తించి అంతర్జాతీయ ప్రామాణికరణ సంస్థ (ఐ.ఎస్.ఓ ) ద్వారా సర్టిఫికేట్ ను అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన మార్గదర్శనలో పలు కాంపెయిన్ లో నిబద్ధతతో పనిచేసిన పలు మీడియా ప్రతినిధులకు సర్వే ఎగ్జిక్యూటీవ్ ,కాంపెయిన్, అసోసియేట్స్ టీమ్, సభ్యులకు పొలిటికల్ స్ట్రాటెజిస్ట్ అజయ్ మారుతీ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో మార్పు కోసం యువత గెలుపొందే విధంగా పలు కీలకమైన సూచనలు సలహాలు ఇస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ సర్పంచ్ చంద్రవర్ధిని యాదగిరి పేర్కొన్నారు. మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో మంగళవారం రోజున మల్లారెడ్డి హాస్పిటల్ వైద్యులచే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత వాసులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో సుమారు 200 పైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్యామల, వైద్య ప్రతినిధులు రవి కిరణ్ వైద్యులు తదితరులు ఉన్నారు.

# ఆర్వీఎం ఆస్పత్రిలో… అరుదైన చికిత్స విజయవంతం

అన్నవాహిక నుండి త్రిభుజాకారంలో ఉన్న ఎముక తొలగింపు

ఆసుపత్రి సీఈఓ దేవరకొండ శ్రీనివాస రావు



**ప్రజాపక్షం/గజ్వేల్:** సిద్దిపేట జిల్లా, ములుగు మండలం, లక్ష్మక్కపల్లి ఆర్వీఎం ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆర్వీఎం ఆసుపత్రి, మెడికల్ కళాశాల సీఈవో దేవరకొండ శ్రీనివాసరావు మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. గజ్వేల్ నియోజకవర్గం, ఇటిక్యాల గ్రామానికి చెందిన తాడూరి యాదగిరి (65) గత మంగళవారం ఓ శుభ కార్యంలో పాల్గొనగా, ఆ విందులో ఆహారం భుజించే సమయంలో అనుకోకుండా త్రిభుజాకారంలో ఉన్న ఎముక మింగేశాడు. ఈ క్రమంలో ఆ ఎముక గొంతు ద్వారా అన్నవాహిక వద్దకు వెళ్లి నిలిచిపోయింది. దీంతో ఆయన శ్వాసపరమైన ఇబ్బందులు ఎదుర్కోవడం, ఆహార సమస్య తలెత్తడం, కడుపునొప్పి తీవ్రమవడం తదితర సమస్యలు ఉత్పన్నమవడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆర్వీఎం ఆసుపత్రి వైద్యులను సంప్రదించారు. వెంటనే స్పందించిన సంబంధిత విభాగం హెచ్ఓడి డాక్టర్ శ్రీనివాస్, మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ అభిషేక్, డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ వరుణ్, డాక్టర్ భావన, డాక్టర్ శ్రీనివాస్ బృందం రోగి యాదగిరికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అన్నవాహిక చివరలో త్రిభుజాకారంలో ఉన్న ఎముక ఉన్నట్లు గుర్తించారు. రోగి యాదగిరి అత్యవసర పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సమస్య పరిష్కారానికి అధునాతనమైన వైద్యం గ్యాస్ట్రోస్కోపీలో నూతన సాంకేతికతను వినియోగించి ఓజిడిస్కో చికిత్స ద్వారా వైద్యుల బృందం సురక్షితంగా ఎముకను తొలగించింది. సమర్థవంతంగా ఆపరేషన్ పూర్తి కావడం, రోగికి తక్షణ నొప్పి నివారించడంతో సులభంగా ఆహారం తీసుకోవడం జరుగుతుంది. ఆపరేషన్ విజయవంతం కావడంతో ఆసుపత్రి యాజమాన్యానికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అయితే తమ ఆసుపత్రిలో అపార అనుభవం, నిష్ణాతులైన వైద్యులచే ఎన్నో క్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసినట్లు సంస్థ చైర్మన్ డాక్టర్ యాకయ్య, సీఈవో దేవరకొండ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ముఖ్యంగా రోగి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించగా, లాభాపేక్షతో కాకుండా సేవాభావానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. రూ.15 లక్షల ఖర్చు అయ్యే ఈ ఆపరేషన్ ఉచితంగా నిర్వహించినట్లు వారు వివరించారు.

# రేణుక ఎల్లమ్మ జమదగ్ని కల్యాణంలో పద్మ దేవేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహర్షి కళ్యాణం కు హాజరైన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు కంటరెడ్డి తిరుపతిరెడ్డి నిజాంపేట మండలం లోని రాంపూర్ లో గౌడ సంఘం సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహర్షి కళ్యాణ మహోత్సవం కు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంటరెడ్డి తిరుపతిరెడ్డి హాజరైనారు. ఈ మేరకు వారికి గౌడ సంఘ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం వారు రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు అందె కొండల్ రెడ్డి, బాపురెడ్డి, మాజీ సర్పంచులు గోపరి నరసింహులు, అరుణ్ కుమార్, మాజీ ఎంపిటిసిలు చింతల స్వామి, పున్న వెంకట స్వామి, బాల్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కొడిపల్లిలో జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ



**ప్రజాపక్షం/కొడిపల్లి:** మండల కేంద్రం లోని కొడిపల్లిలో మంగళవారం స్థానిక బస్టాండ్ వద్ద రాజ్యాంగం కాపాడుకుందాం. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం అనే నినాదంతో రాజ్యాంగ కర్త బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జై భీమ్ నినాదాలతో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పరిశీలకులు ఉట్ల వరప్రసాద్,నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి హాజరయ్యారు. అనంతరం ధర్మసాగర్ గేటు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ, ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి వల్ల రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అనంతరం గ్రామ అధ్యక్షుల నామినేషన్ పత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి మహమ్మద్ నగర్ పిఎసిఎస్ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, ప్రముఖులు శేష సాయి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కాం గ్రెస్ జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్, ఉమ్మడి మండల కాం గ్రెస్ యూత్ నాయకులు బెస్త చిరంజీవి, ఉపాధ్యక్షుడు రఘు ప్ర ధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ చారి, షేకులు యాదవ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యద ర్శి పాషా, బాలా గౌడ్, చంద్రం దుర్గా గౌడ్, పుండరీకం గౌడ్ , క్రొర శ్రీనివాస్, మూడు ధన్సింగ్, వెంకటేష్ గుప్తా, కుర్మా షేకులు, ప్రభాకర్ చారి, శ్రీనివాస్ గౌడ్, కొట్టాల మాజీ సర్పంచ్ నరహరి సత్య గౌడ్, పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు శిక్షణ

**ప్రజాపక్షం/వెల్దుర్తి:** వెల్దుర్తి మండల స్థాయి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు, మౌలిక భాషా ,గణిత సామర్థ్యాల సాధనపై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం మంగళవారం రోజు మండల విద్యాధికారి ఏ.యాదగిరి ప్రారంభించారు. ఉపా ధ్యాయులు ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకోవడానికి, నేర్చుకున్న విషయాలు వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులు చెప్పడానికి ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు కొత్త విషయాలు నేర్చుకోవడం జరుగుతుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలియజేశారు. ఈ శిక్షణలో వెల్దుర్తి మండలం లోని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



## ఉపాధ్యాయులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ఐదు రోజులపాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమానికి ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని పాపన్నపేట మండలం విద్యాధికారి ప్రతాపరెడ్డి సూచించారు. ఐదు రోజులపాటు నిర్వహించే ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంల కోసం ఈ శిక్షణ కొనసాగుతుందన్నారు. ఉపాధ్యాయుల భోదనను మెరుగు పరచటానికి, నూతన విద్యాసంవతనికి ఉపాధ్యాయులను సంసిద్ధులను చేయటానికి, విద్య ప్రమాణాలు పెంచడానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడించారు. ఈ శిక్షణలో మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుండి 125 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రతాప్ రెడ్డితో పాటు ఆర్పిలు రవిందర్ రెడ్డి, ఆనందం, వినిత, సంతోష్, రాజు, సిద్దయ్య, సిఆర్పి లు, ఎంఐఎస్ పాల్గొన్నారు.

# బోనమెత్తిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని వల్మిడిలో జరిగిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సోమవారం బోనం ఎత్తారు. పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలకు పాల్గొని పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, రాఘవరావు, రాజేష్ నాయక్, యాకాంతరావు, రాములు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు చంద్రయ్య, సోమయ్య, సైదులు,పోగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాబోయే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సంస్థాగత సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝూన్సిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదలకు అండగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజల మద్దతు పొందేందుకు ఇంటింటా వెళ్లి ప్రచారం చేయాలని, కాంగ్రెస్ పార్టీ పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ మంజుల భాస్కర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నారబోయిన గూడెంలో రికార్డులను పరిశీలించిన అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని నారబోయిన గూడెంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్‌కుమార్ మంగళవారం గ్రామ పంచాయితీలో రికార్డులు పరిశీలించి గ్రామంలో నర్సరీ, కంపోస్ట్ షెడ్, వైకుంఠదామం స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రా కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట డిపిఒ స్వరూప, ఎంపీడీవో రాములు, ఏపీవో ఐజులు, ఎంపీవో రవీందర్ , పంచాయితి కార్యదర్శి పరుశరాములు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ప్లకార్డ్స్‌తో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకువచ్చిందని విమర్శించారు. 8 గంటల పని స్థానంలో 12 గంటలకు పని పెంచే విధంగా లేబర్ కోడ్లలో పొందుపరిచిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సోమయ్య, వెంకన్న, సమ్మయ్య, కుమార్, ఎల్లయ్య, రాజు, కృష్ణ, మైబు, నాగన్న, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసోమేశ్వర ఆలయానికి రూ.1,11,000 విరాళం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి భక్తుడు రూ.1,11,000 విరాళం అందజేసినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబు మంగళవారం తెలిపారు. ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన తన్నీరు శ్రీనివాసరావు, పద్మ దంపతులు ఆలయానికి మొక్కుగా విరాళం అందజేసినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ వెంకటయ్య, అర్చకులు లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, అనిల్‌కుమార్, నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు అందుకున్న పన్నీరు శ్రీనివాస్



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడు పన్నీరు శ్రీనివాస్ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ జయంతీల సందర్భంగా దళిథ రత్న అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సామాజిక అంశాలపైన గత 25 సంవత్సరాలుగా కళా రంగంలో విశిష్ట సేవలందించినందుకు ఈ అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసే సారధి కళాకారునిగా, బహుజన గాయకునిగా ప్రజలను చైతన్యవంతులను చేసే విభాగంలో తనను దళిత రత్న అవార్డుకు ఎంపిక చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరెన్సీ నోట్ పై అంబేద్కర్ పోటో, సాంస్కృతిక విభాగం జాతీయ అధ్యక్షులు గట్టగల్ల సంజీవ, ప్రజాకవి గాయకులు పిన్నింటి రత్నం, జనగామ శంకర్,కేమిడి కనకరాజు, సంజీవ్‌నాయక్,కారుపోతుల సోమయ్య,భానోత్ గణేష్, చందు, స్వప్న, చామంతి,మమత, రంజాన్ బి పాల్గొన్నారు.

## బోధన నైపుణ్యాలు మెరుగుపరచడం కోసం శిక్షణలు దోహదం



**ప్రజాపక్షం/కొండపాకః** బోధన నైపుణ్యాలు మెరుగుపరచడం కోసం శిక్షణలు దోహదపడతాయని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు.ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ పై ఐదు రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈఓ కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల స్థాయి కనుగుణంగా బోధన చేపట్టి వారిలో విజ్ఞానాన్ని నింపడం కోసం కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.శిక్షణలో అందించిన నవీన పద్దుతుల ద్వారా పిల్లలకు అందించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు.చదవడం, రాయడం, వ్యక్తపరచడం లాంటి అంశాల్లో పిల్లలను తీర్చిదిద్దాలని సూచించారు.బోధన వ్యూహాలతో తరగతి గదుల్లో అనుసరించాలన్నారు.డిఆర్పి శ్రీనివాస్ రెడ్డి, రిసోర్స్ పర్సన్‌లుగా సత్యకృష్ణ, రాంప్రసాద్, అశోక్, శ్రీనివాస్, రామచంద్రం, వెంకటరమణ వ్యవహరించారు.మండలంలోని ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎడ్యుకేషనల్ సెక్రటరి యోగితారాన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడంతో పాటు బలోపేతం చేయాలని సూచించారు. పాఠశాలల స్థాయిని రాష్ట్రంలో టాప్ టెన్‌లో ఉండే విధంగా పాఠశాలలను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సందేశం అందించారు.

## ముగిసిన ఉమ్మడి మండల స్థాయి క్రికెట్ టోర్నీ



**ప్రజాపక్షం/కొండపాకః** కొండపాక మండలం వెలికట్టలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగారావు, పిఎసిఎస్ డైరెక్టర్ సురేందర్‌రావు,ఆరుట్ల సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి మండల స్థాయి క్రికెట్ టోర్నిలో 17 టీములు పాల్గొనగా ఫైనల్‌లో అంకిరెడ్డిపల్లి బందారం టీంలు తలపడ్డాయి.బందారం జట్టు గెలుపొందిింది.రన్నర్ అంకిరెడ్డిపల్లి జట్టు నిలిచింది.మొదటి బహుమతిగా 15,000, రెండో బహుమతి 8,000 అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## బిజెపి బైంసా పట్టణ, కార్యవర్గం ఎన్నిక..



ప్రజాపక్షం/బైంసా: బైంసా పట్టణంలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్,జిల్లా అధ్యక్షుడు రితిష్ రాథోడ్ ఆదేశాను సారం బైంసా పట్టణ ,కార్యవర్గం ఎన్నికైనట్లు పట్టణ అధ్యక్షుడు రావుల రాము,ప్రకటనలో తెలియజేశారు. బైంసా పట్టణ ఉపాధ్యక్షుడు గా సి.హెచ్. వెంకటేష్,గాలి రాజన్న ,తుమ్మల దత్తాత్రి,గడ్డం సా యినాథ్,ప్రధానకార్యదర్శులుగాదగ్గే శ్రీకాం త్,సిందే కపిల్,సెక్రటరీలుగా శాంత గాడేకర్, చర్ల సుభాష్,సందుల్ల శంకర్,జాదవ్ మన్మోహన్,కోశాధికారిగా ఉమేష్ పురోహిత్,తోపాటు 34 మందిని ప ట్టణ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

## దళితరత్న అవార్డు అందుకున్న మదరపు రాములు, మంద రాజు



ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి :దళితరత్న అవార్డును మదరపు రాములు, మంద రాజులు ఇద్దరు అందుకున్నట్లు తెలిపారు. మంగళవారం సికింద్రాబాద్ క్లాసిక్ ఫంక్షన్ హాల్‌లో టీజీ ఎంహెచ్‌డీ ఆధ్వర్యంలో అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ, మాజీ చైర్మన్ కనక రాజు చేతుల మీదుగా దళితరత్న అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితరత్న అవార్డుతో సత్కరించింది. అందుకున్న సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ ఇటుక రాజు, కనకరాజు, రాజలింగంలకు ధన్యవాదాలు తెలిపారు.

## ఐదు రోజుల పాటు వృత్యాంతర శిక్షణ

ప్రజాపక్షం/మోర్తాడ్:ఉపాధ్యాయులకు ఐదు రోజుల పాటు వృత్యాంతర శిక్షణ ఇస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి డి.సమ్మిరెడ్డి తెలిపారు. మంగళశారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ నెల 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జరిగే వృత్యాంతర శిక్షణ కార్యక్రమంలో మండలంలోని అన్నీ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు కూడా పాల్గొంటారని ఎంఈవో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం భాషా వృత్తి నైపుణ్యం పెంపునకు విద్యార్థులలో భాషా నైపుణ్యం గణిత సంబంధిత మౌళిక అభ్యాసన సామార్ధ్యాల పెంపునకు ఈ శిక్షణ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగపడుతుందని సమ్మిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ ఫర్సన్లు, సిఆర్‌పిలు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల స్కావెంజర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి...




ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :ప్రభుత్వ పాఠశాలల స్కావెంజర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రదాన కార్యదర్శి వై.ఓమయ్య అన్నారు. మంగళవారం స్థానిక ఏఐటియుసి నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లు, స్కావెంజర్ల జిల్లాకమిటి సమావేశాన్ని పాఠశాల స్వీపర్లు, స్కావెంజర్ల జిల్లా అధ్యక్షులు చక్రపాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచడానికి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్వీపర్లను స్కావెంజర్లను నియమించడం జరిగిందన్నారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా వేతనాలు కూడా ప్రభుత్వమే నిర్ణయించి పాఠశాల హెడ్మాస్టర్‌ను, పాఠశాల విద్యాకమిటిలకు బాధ్యులుగా బాధ్యతలు నిర్ణయిస్తు వారి ఖాతాలో డబ్బులు జమచేయడం, కార్మికులకు వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ జిల్లాలో ఏ ఒక్క పాఠశాలలో కూడా ఇది అమలు చేయడం లేదన్నారు. కావున ప్రభుత్వం ఎంఈఓల ద్వారా నేరుగా కార్మికుల ఖాతాల్లో ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలను జమ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లు, స్కావెంజర్లకు కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ ఇన్సురెన్సు సౌకర్యం కల్పించాలని అందరికి గుర్తింపు కార్డులు యూనిఫారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రాధ, వసంత, లక్ష్మి, నరసయ్య, సాయన్న, వివిధ మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆరోగ్య మెళకువలు నేర్పాలి..



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:విజయ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న 5 రోజుల శిక్షణ తరగతులను ప్రముఖ ఫిజియోథెరపిస్టు డాక్టర్ కత్తి కిరణ్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులకు రోజు వివిధ రకాల వ్యాయామాలు నేర్పాలిని,అలాగే యోగా కూడా అభ్యాసం చేయించాలని సూచించారు.విద్యార్థులు సరైన క్రమంలో వ్యాయామన్ని చేయకపోతే జరిగే అనర్థాల గురించి వివరిస్తూ,వాటిని విధంగా నివారించాలో పలు సూచనలు చేశారు.అదేవిధంగా చరవాణులు ఎక్కువ కాలం చూడడం వల్ల మెడ భాగంలో స్పాండిలైటిస్ వంటి రుగ్మతలు ఎక్కువగా రావడం జరుగుతుందని,నిద్ర పోయే సమయంలో కూడా రకరకాల స్పాండిలైటిస్లు,సయాటికలు వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు.కావున ఇలాంటి రాకుండా వ్యాయామ ఉపాధ్యాయులకు తగిన నివారణ చర్యలు,సూచనలు,సలహాలు చేశారు.వాటిని విద్యార్థులకు కూడా అందించాలని సూచించారు.ఈ సందర్భంగా కోర్సు బాధ్యులు శ్రీ యన్ ప్రవీన్ కుమార్,డిఆర్పీలు,వ్యాయామ ఉపాధ్యాయులు కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సీఎంఒ ప్రవీణ్ కుమార్,డిఆర్పి లు,శ్రీనివాస్,భూమన్న,జమున,అన్నపూర్ణ,ఎస్.సి.ఎఫ్ కార్యదర్శి రవీందర్ గౌడ్,మాజీ ఎస్‌జిఎఫ్ కార్యదర్శి వె ంకట రమణారావు,వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అ ధ్యక్షుడు భోజన్న,వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నా రు.

## నిర్మల్ పోలీస్ సరికొత్త కార్యక్రమం..కమ్యూనిటీ మధ్యవర్తిత్వం..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ గ్రామ స్థాయిలో కమ్యూనిటీ మధ్యవర్తిత్వం ద్వారా న్యాయం అందించేందుకు ఒక ముందడుగు వేసింది.ఈ మేరకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ మంగళవారం సాయంత్రం జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయంలో జిల్లాలోని పోలీస్ అధికారులతో ఆన్‌లైన్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశంలో ముఖ్యంగా గ్రామ స్థాయిలో చేపట్టనున్న కమ్యూనిటీ మధ్యవర్తిత్వం కార్యక్రమంపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,మధ్యవర్తులుగా ఎంపిక చేయబడే వ్యక్తులు సమాజానికి సేవ చేసిన వారై ఉండాలని,మంచి పేరు కలిగి ఉండాలని,ప్రజల విశ్వాసాన్ని పొందిన వారై ఉండాలని స్పష్టం చేశారు.రిటైర్డ్ ఉద్యోగులు,ఉపాధ్యాయులు,సామాజిక కార్యకర్తలు,గ్రామ పెద్దల వంటి వారు ఈ ప్రక్రియలో భాగస్వాములు కాగలరని ఆమె తెలిపారు.ఈ విధానం ద్వారా ప్రజలను న్యాయ పరిష్కార ప్రక్రియలో భాగం చేయడం వల్ల గ్రామాల్లో శాంతియుతమైన వాతావరణం నెలకొంటుందని ఆమె ఆశాభావం




వ్యక్తం చేశారు.అనంతరం,జూన్ 14న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను దృష్టిలో ఉంచుకుని,ఇప్పటివరకు లోక్ అదాలత్‌లో పరిష్కరించబడిన కేసుల వివరాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి,అవినాష్ కుమార్,రాజేష్ మీన ఐపీఎస్,పలువురు ఇన్స్పెక్టర్లు,ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ.. ఒకరికి గాయాలు

ప్రజాపక్షం/శంకరపట్నం : ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఒకరికి గాయాలైన సంఘటన శంకరపట్నం మండలంలో చోటు చేసుకుంది మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన చామందుల సుధాకర్ కూతురు సంధ్యతో మంగళవారం కేశవపట్నం నుంచి బొమ్మనపల్లికి వెళ్తుండగా కరీంపేట గ్రామం ఊరి చివర బ్రిడ్జి మూలమలుపు వద్ద మొగిలిపాలెం గ్రామానికి చెందిన చిన్నబోయిన రాహుల్ కొండపల్కలకు వెళ్తుండగా పల్సర్‌బైక్, టివిఎస్ ఎక్సెల్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఎక్సెల్‌పై ఉన్న సుధాకర్‌కు కుడికాలుకు తీవ్ర గాయం కాగా, తలకు బలమైన గాయం తగలడంతో రోడ్డుపై పడ్డాడు. స్థానికులు 108కి ఫోన్ చేయడంతో సిబ్బంది సతీష్‌రెడ్డి, గోపికృష్ణలు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రునని అంబులెన్స్‌లో ప్రథమచికిత్స చేసి కరీంనగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆటో ఆకలి కేకల మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన 'చల్ల'

ప్రజాపక్షం/కరీంనగర్:ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న హైదరాబాద్‌లో ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర ఆటో కార్మికుల మహాసభ పోస్టర్‌ను మంగళవారం బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆవిష్కరించారు. మహాసభకు ఆటో కార్మికులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు మద్దుల రాజేందర్, ఉపాధ్యక్షులు రాంగోపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ, బిఆర్ఎస్ 37వ డివిజన్ అధ్యక్షుడు ఆరె రవి గౌడ్, 55వ డివిజన్ అధ్యక్షుడు చేతి చంద్రశేఖర్, దాసరి ప్రభాకర్, వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్‌లు పాల్గొన్నారు.

## మహానాడు నిర్వహణ కమిటీలో ఇద్దరి నియామకం

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : తెలుగుదేశం పార్టీ ఈనెల 27, 28, 29 నాడు కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఇద్దరిని నియమించినట్లు టిఎన్ఎస్ఎఫ్ పెద్దపల్లి పార్లమెంటు నాయకులు ఎండి.వాజిద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు నుండి పెద్దపల్లి పార్లమెంటు కన్వీనర్ సంజయ్‌కుమార్‌ను రవాణా కమిటీలో సభ్యుడిగా, మాజీ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లపల్లి రవీందర్‌ను రక్తదానం మెడికల్ క్యాంప్ కమిటీలో సభ్యుడిగా నియమించడం జరిగిందని, ఈ నియామకం పట్ల తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో యువతకే అవకాశాలు దక్కుతాయని ఇదొక నిదర్శనమని, రాబోయే రోజుల్లో యువతకు అవకాశాలు వస్తాయని అన్నారు. ఈ సమావేశంలో సతీష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట సిఐను కలిసిన బిజెపి నాయకులు



ప్రజాపక్షం/జమ్మికుంట : జమ్మికుంట పట్టణానికి నూతనంగా వచ్చిన సిఐ రామకృష్ణ గౌడ్‌ను బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు, జమ్మికుంట పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ ల ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్‌రావు మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ కాపాడే విషయంలో బిజెపి కార్యకర్తలు పోలీసులకు చేదోడు వాదోడుగా ఉంటారని తెలిపారు. గతంలో పనిచేసిన అధికారుల కంటే ప్రస్తుతం వచ్చిన సిఐ రామకృష్ణ గౌడ్ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటారని, జమ్మికుంటకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా పనిచేస్తాడనే ఆశాభావం వ్యక్తం చేశారు. సిఐని కలిసిన వారిలో ఎర్రబెల్లి సంపత్‌రావు, జీడి మల్లేష్, కోరె రవీందర్, పల్లపు రవి, దొంతుల రాజకుమార్, అప్పం మధు యాదవ్, కొమ్ము అశోక్, మేక సుధాకర్ రెడ్డి, ఇటిక్యాల స్వరూప, తోడి రవిచంద్ర రెడ్డి, పత్తి జనార్దన్ రెడ్డి, తదితరులున్నారు